జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

31-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :244 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : కాసే అమృత

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ



### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.




## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

### వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ


### అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం,

పేజి 2లో ▶

## ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు



ఆటిజం క్లినికల్ చికిత్సకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీని చికిత్సలో మూలకణ థెరపీ ని ఉపయోగించడం అనైతికమని, దీన్ని కొనసాగించడం ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఆమోదిత, వైద్య పర్యవేక్షణలో చేసే క్లినికల్ ట్రయల్స్ (జశ్రీఅఅఅఝశ్రీ ౖతీఋశ్రీం) కోసం మాత్రమే ఈ థెరపీని అనుమతించాలని స్పష్టం చేసింది.స్టెమ్ సెల్స్ థెరపీతో ఆటిజం నయమవుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ ముంబయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ చికిత్స ప్రభావంతమైందని నిరూపించేందుకు తగిన శాస్త్రీయ

2లో

## ప్రభుత్వం చేసే మంచిని చేరవేయండి

### దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి

### పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు

ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు.

పేజి 2లో ▶



## కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం

హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని సిట్ నిర్ణయించింది. ఎల్లుండి మధ్యాహ్నం 3గంటలకు నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్టు సమాచారం.విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా.. కేసీఆర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. అందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.



## జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బిఆర్‌నాయుడు



తిరుమల: గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు.

## ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్

బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి



2లో

## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

80శాతం స్థానికులకే ఉద్యోగాలు

జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి



2లో

## నదీ జలాల వివాదాలపై కేంద్ర జలశక్తిశాఖ సమావేశం

దిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలపై ఏర్పాటైన కమిటీ.. కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశమైంది. నీటి వివాదాలపై ఈనెల 2న కేంద్ర జలశక్తిశాఖ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జలసంఘం ఛైర్మన్? అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. నీటి పంపకాలు, సమస్యలు, వివాదాలపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ అయ్యింది.



జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348
సందేశ టైమ్స్
నిజం దాగదు - వార్త ఆగదు
31-01-2026

# సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలు

**సంగారెడ్డి/జనవరి 30(సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి: బి.సంగమేశ్వర్)**
సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న పటోళ్ల శశిధర్ రెడ్డి , ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు , పట్టణ అధ్యక్షులు రాస వెంకటేశ్వర్లు , కార్యదర్శి నరసింహులు , మాజీ సిడిసి చైర్మన్ బుచ్చి రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి , డాక్టర్ శ్రీహరి , హాకీమ్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఈరోజు 32 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన 8 వార్డుల అభ్యర్థులను త్వరలోనే ప్రకటిస్తామని నాయకులు తెలిపారు.

### బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

వార్డ్ నంబర్ 1 - దండు నర్సిములు
వార్డ్ నంబర్ 3 - నంద నాయకుల నరసింహారాజు
వార్డ్ నంబర్ 4 - కసిని శ్రీకాంత్
వార్డ్ నంబర్ 5 - షాజిదా బేగం ( యూనిస్ బేగ్)
వార్డ్ నంబర్ 7 - మొగుళ్ళ శరత్ యాదవ్
వార్డ్ నంబర్ 8 - కర్రే సురేష్
వార్డ్ నంబర్ 9 - లాడే శిరీష ( బాలు)
వార్డ్ నంబర్ 10 - ప్యాట విటల్ రెడ్డి
వార్డ్ నంబర్ 11 - పొన్న దశరథ్ రెడ్డి
వార్డ్ నంబర్ 12 - పొన్న రాజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 14 - అల్లూరి లక్ష్మణ్
వార్డ్ నంబర్ 16 - కొత్తపల్లి శ్రీకాంత్
వార్డ్ నంబర్ 17 - నౌషిన్ ( ఎండి మున్ను)
వార్డ్ నంబర్ 18 - దుర్గాల లక్ష్మి
వార్డ్ నంబర్ 19 - చాకలి స్వప్న ( నర్సింలు)
వార్డ్ నంబర్ 20 - గౌసియా బేగం
వార్డ్ నంబర్ 22 - మున్నూరు విష్ణువర్ధన్
వార్డ్ నంబర్ 23 - ఎం.ఆర్. మనోరంజని ( వెంకటేశ్వర్లు)
వార్డ్ నంబర్ 24 - అరిఫా బేగం
వార్డ్ నంబర్ 25 - అంజుమ్ ( ఎండి
వార్డ్ నంబర్ 26 - ఎండి జీషన్ పర్వేజ్
వార్డ్ నంబర్ 27 - నక్క మంజులత ( నాగరాజు గౌడ్)
వార్డ్ నంబర్ 28 - కాశిపురం లక్ష్మి ( గంగయ్య)
వార్డ్ నంబర్ 29 - బేగరి శ్రీకాంత్



వార్డ్ నంబర్ 31 - శంకరి విజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 32 - నాయకోటి అశ్విని ( నవీన్ కుమార్)
వార్డ్ నంబర్ 33 - ఆర్.వి. గోవర్ధన్ నాయక్
వార్డ్ నంబర్ 34 - షబానా బేగం
వార్డ్ నంబర్ 35 - శంకరన్నోల్ల శైలజ ( మల్లేశం)
వార్డ్ నంబర్ 36 - లాడే మనీలా ( మల్లేశం)
వార్డ్ నంబర్ 37 - బలవంతుల జలేందర్ రావు
వార్డ్ నంబర్ 38 - ఎండి జాఫర్

## దారి దోపిడి కేసు ఛేదన.. 4.70 లక్షల దొంగ సొత్తు స్వాధీనం - జహీరాబాద్ పోలీసులు

**సంగారెడ్డి, జనవరి 30 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)**



ఆదర్శనగర్ కాలనీలో మహిళ మెడలోని పుస్తెలతాడు దొంగిలించిన దారి దోపిడి కేసును జహీరాబాద్ పోలీసులు విజయవంతంగా చేదించారు. తేదీ 22-01-2026న సాయంత్రం 7.30 గంటల సమయంలో పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించి రెండున్నర తులాల పుస్తెలతాడు దొంగిలించగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాలతో డిఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహించగా, 30-01-2026 ఉదయం అల్గోల్ చౌరస్తా వద్ద వాహన తనిఖీల్లో నిందితులను పట్టుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన ఆయాజ్ (24), మహ్మద్ నిజాం (31)ల నుంచి రూ.4.70 లక్షల విలువైన 2.5 తులాల పుస్తెలతాడు, రెండు కత్తులు, పల్సర్ బైక్ స్వాధీనం చేసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రెస్‌మీట్‌లో డిఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో కేసు చేదించామని తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ రివార్డులకు ప్రపోజల్స్ పంపనున్నట్లు వెల్లడించారు.

## రాయికోడు ఎస్సీ వాడలో పౌర హక్కుల రక్షణ చట్టంపై అవగాహన సదస్సు



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ జనవరి 30**
ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయికోడు గ్రామంలోని ఎస్సీ వాడలో పౌర హక్కుల రక్షణ చట్టం, దళితులకు కల్పిస్తున్న రక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్--17 ద్వారా అంటరానితనాన్ని పూర్తిగా నిషేధించిన విషయాన్ని, ఉల్లంఘనలకు విధించే శిక్షలను ప్రజలకు వివరించారు. దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగిన సందర్భాల్లో నిందితులకు పడే శిక్షలు, బాధితులకు ప్రభుత్వం అందించే న్యాయ సహాయం, రక్షణ, ఆర్థిక సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, అలాంటి జంటలకు రక్షణతో పాటు రూ.2.50 లక్షల ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందిస్తుందని, దరఖాస్తు విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహ సంక్షేమ అధికారి బి.కృష్ణవంశీ, రెవెన్యూ సిబ్బంది నాగరాజు, జైపాల్, పోలీస్ శాఖ ఏఎస్ఐ యాదగిరి, పంచాయతీ సెక్రటరీ శివశంకర్, జిపిఓ గోపాల్, వరం సొసైటీ మాజీ వైస్ చైర్మన్ బాళ్లమొల్ల తుకారాంతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు చెందిన సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం

**సంగారెడ్డి జనవరి 30 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి. సంగమేశ్వర్)**



సంగారెడ్డి జిల్లాలోని అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు చెందిన సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. అలాగే, ఏర్పాటు చేసిన వివరాలను కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి కె. లలిత గారు సూచించారు.

**పోర్టల్ వెబ్‌సైట్:**
ఏర్పాటు చేయని లేదా వివరాలను పోర్టల్‌లో నమోదు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున, సంబంధిత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాటు చేసి, పూర్తి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మరియు సంస్థల యాజమాన్యాలను తెలియచేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**మెదక్/అల్లాదుర్గం జనవరి 30(సందేశం టైమ్స్: నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనీల్ కుమార్)**



అల్లాదుర్గం గ్రామం లో సీఎం కప్పు వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపిస్తే గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని. అల్లాదుర్గ్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ను కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఈరోజు ఉదయం ఘనంగా ప్రారంభించారు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి టాస్ వేసి తొలి మ్యచిని ప్రారంభించారు అనంతరం శేషారెడ్డి, వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడరు క్రీడలు మానసిక ఉల్లాసంతొ పాటు శారీరకధృఢత్వ ని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, తాసిల్దారు మల్లయ్య, ఎంఈఓ లక్ష్మణ్, స్కూల్ హెడ్ మాస్టర్ పిచ్చయ్య , ఉపాధ్యాయులు, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉప సర్పంచ్ పాండు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, శ్రీకాంత్,క్రీడాకారులు నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## ఉద్దేశపూర్వకంగా అనలేదు... పోలీసులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్షమాపణలు



కరీంనగర్ జిల్లా వీణవంకలో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పోలీసులపై భారత రాష్ట్రసమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు క్షమాపణలు చెబుతున్నట్లు కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని, పోలీసుల మనోభావాలు దెబ్బతింటే క్షమించాలన్నారు. సీఎం ప్రోద్బలంతో తనపై, తన కుటుంబంపై రాజకీయ కక్ష సాధిస్తున్నారని చెప్పారు. పోలీసులు, అధికారులంటే తనకు ఎంతో గౌరవమన్నారు. సమ్మక్క జాతరకు వెళ్తుండగా అడ్డుకుని తీవ్ర ఒత్తిడి చేశారని.. ఆ సమయంలో నోరు జారానని, ఉద్దేశపూర్వక మాటలు కావని పేర్కొన్నారు.

## కౌన్సిలర్ గా బరిలోకి దిగుతున్న కలం వీరుడు

**- 13వ వార్డు నుండి బరిలోకి దిగుతున్న రాయల పోలయ్య**



**సందేశం టైమ్స్:**
అశ్వరావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మొట్టమొదటి మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆధార్ పార్టీ నుండి పోటీ చేస్తున్న రాయల పోలయ్య. అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న రాయల పోలయ్య జర్నలిస్టుగా అందరికీ సుపరిచితుడే అందరి అభిమానాన్ని చూరగొన్నా పోలయ్య మొట్టమొదటిసారిగా అశ్వరావుపేటలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఆధార్ పార్టీ నుండి 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. మూడవరోజు నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన రాయల పోలయ్య . జర్నలిస్టుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులు అందరికీ తెలిసినవాడుగా నోట్లో నాలుకల ఉండే పోలయ్య కు అవకాశం రావడం దాన్ని సద్వినియోగపరచుకోవడం ఆయనకి కలిసివచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న రాయల పోలయ్యను ఆశీర్వదించాల్సిందిగా 13వ వార్డు ఓటర్లను అభ్యర్థిస్తూ మీడియా ద్వారా వేడుకుంటున్నారు. మరి రాయల పోలయ్య గెలుపులో మనం కూడా ఒక అడుగు ముందు కు వేద్దాం.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి,నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**సందేశం టైమ్స్:**
కొత్తగూడెం:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం,నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ,మెటల్ డిటెక్టర్లు,బారికేడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతియుత,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

## పంచగాం గ్రామంలో గంజాయి అక్రమ సాగు కేసు - 685 మొక్కలు, 17.741 కేజీ ఎండిన గంజాయి స్వాధీనం

**సంగారెడ్డి, జనవరి 30 ( సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)**



ఆజ-మెదక్ మరియు సంగారెడ్డి పర్యవేక్షణలో, డీటీఎఫ్ సంగారెడ్డి బృందం నారాయణఖేడ్ మండలం పంచగామ గ్రామం సైనో. 45/15/1లో గంజాయి అక్రమ సాగు కేసును గుర్తించింది. ఈ దాడిలో 685 గంజాయి మొక్కలు, 17.741 కేజీ ఎండిన గంజాయి, 0.897 కేజీ గంజాయి విత్తనాలు, రూ.30,000 నగదు, ఒక డిజిటల్ వేయింగ్ మెషీన్ మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేయబడ్డాయి. కేసులో అవుటి నాగయ్య (వయసు 48, తండ్రి: బగయ్య, నివాసం: పంచగామ గ్రామం, నారాయణఖేడ్ మండల్, సంగారెడ్డి) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసిన వస్తువులు, కేసు పత్రాలు మరియు అరెస్టు చేసిన వ్యక్తిని నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌కి అప్పగించారు.

## సంగారెడ్డి / సదశివపేట్ మున్సిపల్1 2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా చీల స్వరూప చీల మల్లన్న నామినేషన్ దాఖలు

**సంగారెడ్డి నియోజకవర్గం , జనవరి 30( సందేశం టైమ్స్ నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనీల్ కుమార్)**



సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా సదశివపేట్ మున్సిపాలిటీ 12వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా చీల స్వరూప చీల మల్లన్న శుక్రవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటలకు 12 వార్డు నుంచి వార్డు ప్రజలు, సభ్యులు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి బాణాసంచా కాలుస్తూ భారీ ఊరేగింపుగా బయలుదేరి తన వార్డు గుండా వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మ్యాదపల్లి కుమార్ పెద్దలు మహిళలు, యువత, 12వ వార్డు సభ్యులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ..
# అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా

**- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**

సంగారెడ్డి, జనవరి 30( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )




సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార వ్యయాలపై కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు ముగిసే వరకు ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఏఈఓల బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి అభ్యర్థి ప్రచార ఖర్చులు ఖచ్చితంగా ఖాతాల్లో నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే అంశాలపై సన్నిహితంగా పరిశీలన జరపాలని సూచించారు. డబ్బు, మద్యం, విలువైన వస్తువుల అక్రమ పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలు, నగదు కదలికలు, బల్క్ సరఫరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు సమన్వయంతో పనిచేసి గట్టి పర్యవేక్షణ కొనసాగించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను పకడ్బందీగా అమలు చేసి, ఏ ఉల్లంఘన జరిగినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డిసిఓ కిరణ్ కుమార్, ఎం.సి.సి నోడల్ అధికారి జగదీష్, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి విజయలక్ష్మి, ఎల్డిఎం నర్సింగ్ రావు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా
# జాతిపిత మహాత్మాగాంధీ గారి వర్ధంతి కార్యక్రమం

**- హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ఆచరణలో చూపిన మహాత్మాగాంధీ గారుచిరస్మరణీయులు**

**- వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు గారు**

సందేశం టైమ్స్ న్యూస్ కోదాడ, ప్రతినిధి జనవరి30

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో ఈరోజునజాతిపిత మహాత్మాగాంధీ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు గారు జాతిపిత మహాత్మాగాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులుగారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత



వ్యక్తి మహాత్మా గాంధీ గారు అని కొనియాడారు దేశంకోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అహింస సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన ఆమహనీయునిసేవలను స్మరించుకుంటూనేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య కొల్లు సుబ్బారావు చుండూరు మురళి హనుమంతు లక్ష్మీనరసింహారావు దాములూరి మురళి శీలం చిన సైదులు చింతా సునిత రాములురేవూరి శ్రీనివాసరావు లింగరాజు కళ్యాణ్ రావు గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ముచ్చటగా తల్లి, కుమారుడు.. ఒకే రోజు, ఒకే చోట టైప్‌రైటింగ్ పరీక్షకు హాజరు

సూర్యాపేట, సందేశం టైమ్స్ - రిపోర్టర్: పేరురి



నేటి పోటీ ప్రపంచంలో చదువుకు వయస్సుతో సంబంధం లేదని నిరూపిస్తున్నారు ఈ తల్లి. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన చీమ శ్రీలత, ఆమె కుమారుడు అల్లిక ఆశిక్ ఇద్దరూ కలిసి నేడు (జనవరి 30, 2026న) నిర్వహించిన టైప్‌రైటింగ్ పరీక్షకు హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు.

**వివరాల్లోకి వెళ్తే:**

కోదాడలోని శ్రీ గాయత్రి టైప్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న వీరిద్దరూ, సూర్యాపేటలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రంలో తమ పరీక్షలను రాశారు.

-కుమారుడు అల్లిక ఆశిక్: గతంలో (జూలై 2025) ఇంగ్లీష్ జూనియర్ (25) పరీక్షను సెకండ్ డివిజన్‌లో ఉత్తీర్ణుడవ్వగా, నేడు ఇంగ్లీష్ లోయర్ (30) పరీక్షకు హాజరయ్యాడు.

-తల్లి చీమ శ్రీలత: తన పట్టుదలను చాటుతూ నేడు ఇంగ్లీష్ హయ్యర్ (45) పరీక్షను రాశారు.

-ఒకే రోజు, ఒకే కేంద్రంలో తల్లి తన ఉన్నత స్థాయి పరీక్షను, కుమారుడు లోయర్ పరీక్షను రాయడం చూసి తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వారిని అభినందించారు. తన కుమారుడితో పోటీ పడి మరి చదువుకుంటూ, కెరీర్‌లో ముందుకు సాగుతున్న శ్రీలత పట్టుదల ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది.

## హరీష్ పుట్టినరోజున సేవా సందడి.. 150 మంది వృద్ధులకు అన్నదానం

వట్పల్లి, జనవరి 30( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)




సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో అల్లాదుర్గం బస్వరాజు కుమారుడు హరీష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాతృదేవోభవ అనాథాశ్రమం శ్రీ శ్రీ శ్రీ సహస్ర లింగేశ్వరా దివ్య క్షేత్రంలో కేక్ కట్ చేసి పుట్టినరోజును జరుపుకున్న సందర్భంగా, హరీష్ పేరున అతని తండ్రి బస్వరాజు, బాబాయ్ విష్ణు చేతులమీదుగా 150 మంది వయోవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తూ, హరీష్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బస్వరాజు, విష్ణు, బాబుగౌడ్, శివమూర్తి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వట్పల్లి మండలంలో ఘనంగా సీఎం'స్ కప్ క్రీడా పోటీల ప్రారంభం

వట్పల్లి, జనవరి 30( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)






సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల స్థాయి సీఎం'స్ కప్ క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరవెల్లి ప్రాంగణంలో ఎంపీడీవో సాయి తరుణ్, తహశీల్దార్ జంగేశ్వర్‌లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి తరుణ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులు, యువత సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుకుగా పాల్గొని ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. తహశీల్దార్ జంగేశ్వర్ మాట్లాడుతూ గెలుపు--ఓటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా ముందుకు సాగాలని, గెలిచినవారు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మండల విద్యాధికారి రంజిత్ కుమార్ విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరవెల్లి సర్పంచ్, బహుమతుల ప్రదాత సర్పంచ్ చిన్న పట్ల మల్లీశ్వరి సంగమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావ్, ప్రధానోపాధ్యాయులు డి. సాయిలీల, పీడీలు మనోహర్, వెంకటేశం, సంగ్రామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం కవిత నామినేషన్ దాఖలు

సంగారెడ్డి, జనవరి 30 (సందేశం టైమ్స్ -- సంగారెడ్డి టౌన్ ప్రతినిధి బి సంగమేశ్వర్ )



సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని నాలుగో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు సతీమణి నీలం కవిత శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు చిట్కుల్ దుర్గామాత ఆలయంలో నామినేషన్ పత్రాలను అమ్మవారి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాలుగో వార్డ్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో నీలం నివాసానికి చేరుకుని నీలం మధు చేతుల మీదుగా నీలం కవితకు నామినేషన్ పత్రాలు అందజేస్తూ ఆమెను గెలిపిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఇస్నాపూర్ ఐలా కార్యాలయంలో అధికారికంగా నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆందోల్-జోగిపేట్ మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టిబాబు నామినేషన్ దాఖలు

ఆందోల్-జోగిపేట్, జనవరి 30( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )



సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా ఆందోల్-జోగిపేట్ మున్సిపాలిటీ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిట్టిబాబు శుక్రవారం తన నామినేషన్‌ను ఘనంగా దాఖలు చేశారు. ఉదయం 1.30 గంటల నుంచి 15వ వార్డు పరిధిలో వార్డు సభ్యులు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ఊరేగింపుగా బాణాసంచా కాలుస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగిస్తుందని, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికే మళ్లీ ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మహమ్మద్ నజీర్, అడ్డు కాజా, వీరేశం, చోటు ఖాన్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ఆందోల్--జోగిపేట్ మున్సిపల్ 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్లూరి శేఖర్ నామినేషన్ దాఖలు

జోగిపేట ఆందోల్ , జనవరి 30 ( సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగమేశ్వర్ )



సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా ఆందోల్--జోగిపేట్ మున్సిపాలిటీ 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పట్లూరి శేఖర్ శుక్రవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటలకు రాజా రాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వార్డు ప్రజలు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి బాణాసంచా కాలుస్తూ భారీ ఊరేగింపుగా తన వార్డు గుండా వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) సీనియర్ నాయకులు ఆకుల శంకర్, డాక్టర్ సల్మాన్ ఖాన్, అశోక్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, 13వ వార్డు సభ్యులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## ఆందోల్-జోగిపేట్ మున్సిపల్ 2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా చిన్న విజయకుమార్ నామినేషన్ దాఖలు

ఆందోల్ నియోజకవర్గం, జనవరి 30( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)




సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా ఆందోల్--జోగిపేట్ మున్సిపాలిటీ 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా చిన్న విజయకుమార్ శుక్రవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటలకు రెండో వార్డు నుంచి వార్డు ప్రజలు, సభ్యులు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి బాణాసంచా కాలుస్తూ భారీ ఊరేగింపుగా బయలుదేరి తన వార్డు గుండా వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, 2వ వార్డు సభ్యులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## బాల్య వివాహాలను అరికడదాం.. ఆడపిల్లలను చదివిద్దాం

కోదాడ, జనవరి 30: సందేశం టైమ్స్



అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయం మరియు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఇవి ఆడపిల్లల భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం విద్యార్థులు మరియు గ్రామస్తులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య,,హైస్కూల్ హెడ్ మాస్టర్ చలసాని శేఖర్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ నాగేందర్ రెడ్డి, మండల న్యాయ సేవా సమితి కోఆర్డినేటర్ కోటయ్య, కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, జ్యోతి, ఆశావర్కర్ మరియమ్మ, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.